

గోల్కొండ కోటలోని శ్రీ జగదాంబిక ఎల్లమ్మ మహంకాళి దేవాలయంలో జరిగిన ఉగాది వేడుకల్లో భక్తులు



గోల్నాకలో తెలుగు నూతన సంవత్సర పంచాంగాన్ని ఆవిష్కరిస్తున్న కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్ గౌడ్, తదితరులు



ఉగాది సందర్భంగా ఆసిఫ్ నగర్ డివిజన్, ఇంద్రానగర్‌లోని ఆలయంలో భక్తులకు ప్రసాదం పంపిణీ చేస్తున్న రవి, తదితరులు





హిందీనగర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో నిర్వహించిన ఉగాది వేడుకల్లో పాల్గొన్న జాంబాగ్ డివిజన్ కార్పొరేటర్ రాకేశ్ జైస్వాల్, తదితరులు

# ఘనంగా ఉగాది వేడుకలు

**దేవాలయాల్లో ప్రత్యేక పూజలు, పంచాంగ శ్రవణాలు.. పలు ప్రాంతాల్లో ఉగాది పచ్చడి పంపిణీ**

అంబర్‌పేట, మార్చి 30 : నూతన తెలుగు సంవత్సర ఉగాది వేడుకలను అంబర్‌పేట నియోజకవర్గంలో ఘనంగా జరుపుకున్నారు. కోటి ఆశలు, కొంగొత్త ఆలోచనలతో తెలుగు నూతన సంవత్సరానికి ఆదివారం ప్రజలు స్వాగతం పలికారు. కొత్త పంచాంగం పురివిప్పుకొంది. షడ్రుచులు కలగలిపిన పచ్చడిని అంతా స్వీకరించారు. ఈ సందర్భం గా నియోజకవర్గంలోని దేవాలయాల్లో ప్రత్యేక పూ జలు నిర్వహించారు. సాయంత్రం పంచాంగ శ్రవ ణం గావించారు. అలాగే అంబర్‌పేట మహంకాళి దేవాలయంలో పంచాంగ శ్రవణం జరిగింది. న్యూనల్లకుంటలోని న్యూరామాలయం, ఛే నంబర్‌లోని శ్రీరామ మందిర్, బాగ్‌అంబర్‌పేట శ్రీషిర్డీ సాయిబా బా దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నల్లకుంటకు చెందిన బీఆర్‌ఎస్ పార్టీ యూత్‌వింగ్ అధ్యక్షుడు మహేశ్.. మాజీ మంత్రి, ఎమ్మెల్యే కేటీఆర్‌ను కలిసి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.



ఉగాది పండుగ సందర్భంగా బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే కేటీఆర్‌ను కలిసి పండుగ శుభాకాంక్షలు తెలిపి.. ఫొటోను బహూకరిస్తున్న నల్లకుంట బీఆర్‌ఎస్ యూత్‌వింగ్ అధ్యక్షుడు మహేశ్, తదితరులు

### పంచాంగం ఆవిష్కరణ..

గోల్నాక : ఉగాది పర్వదినం సందర్భంగా తెలుగు కొత్త సంవత్సర పంచాంగాన్ని గోల్నాక డివిజన్ కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్ గౌడ్ ఆవిష్కరించారు. ఆదివారం గోల్నాక కార్పొరేటర్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సంత్ గాడ్గే బాబా భారత సేవా సమితి ఆధ్వర్యంలో రూపొందించిన శ్రీ విశ్వావసు నామ సంవత్సర పంచాంగాన్ని ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె డివిజన్ ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి ప్రతినిధులు పొలాస శ్రీనివాస్, కిశోర్ కుమార్, సాయికుమార్, ప్రమోద్ కుమార్, అశోక్, నర్సింగ్‌రావు, రాఘువేందర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

- కాచిగూడ: ఉగాది సందర్భంగా ఆదివారం నింబోలి అడ్డా కార్యాలయంలో కాచిగూడ కార్పొరేటర్ ఉమా రమేశ్ యాదవ్, తదితరులు పూజలు నిర్వహించారు. పూజలో కన్నె రమేశ్ యాదవ్, సుభాశ్‌పటేల్, సంతోశ్, మల్లికార్జున్, అరవింద్, భీమ్‌రాజ్, రవి యాదవ్, పాల్గొన్నారు.

- అబిడ్స్ : హిందీనగర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించారు. జాంబాగ్ డివిజన్ కార్పొరేటర్ రాకేశ్ జైస్వాల్ నేతృత్వంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో గోల్కొండ జిల్లా అధ్యక్షుడు ఉమా మహేందర్ , నాయకులు శ్రీనివాస్ యాదవ్, అమర్‌సింగ్, సుధీర్, మయూర్, రఘు , రామకృష్ణ , సందీప్, విజయ్ పాల్గొన్నారు.

### తెలుగు పండుగలను కాపాడుకుందాం ..

మెహదీపట్నం : ప్రజానాట్యమండలి నాంపల్లి జోన్ కమిటీ ఆధ్వర్యంలో ఉగాది పండుగ సందర్భంగా ఉగాది పచ్చడి పంపిణీ చేశారు. ప్రజానాట్యమండలి రాష్ట్ర మాజీ అధ్యక్షుడు మారన్న, హైదరాబాద్ జిందాబాద్ నగర కార్యదర్శి కె.వీరయ్యలు హాజరయ్యారు. ఈ సందర్భంగా మారన్న మాట్లాడుతూ.. మన తెలుగు పండుగలు కనుమరుగవుతున్నాయని, తెలుగు పండుగలను కాపాడుకునే బాధ్యత మన అందరిదని అన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు మల్లేశ్, వెంకటస్వామి, శంకర్, కళ్యాణ్, విజయనిర్మల, దినేశ్, మనస్వీ, వీరేశం, శివాజీ నగర్ బస్తీవాసులు పాల్గొన్నారు.

### గోల్కొండ కోటలో..

ఉగాది పండుగను ఆదివారం ఉదయం గోల్కొండ కోటలోని శ్రీ జగదాంబిక ఎల్లమ్మ మహంకా ళి దేవాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి ఉగాది పచ్చడి చేసి అమ్మవారికి ప్రసాదించి భక్తులకు పంచారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి సర్వేశ్, సురేశ్, ఆలయ వృత్తి పనివారుల సంఘం అధ్యక్షుడు తంగడపల్లి శివశంకర్, ఆలయ మాజీ చైర్మన్ బలప్రసాద్ తివారీ, ఆలయ సభ్యులు నాగన్న , ఉపాధ్యక్షులు శ్రీకాంత్ చారి, ఈశ్వర్ ప్రసాద్, శ్రవణ్, అశోక్, నవీన్‌కుమార్, రాజు, మహేశ్, శివరాజ్, నరసమ్మ, రాములు పాల్గొన్నారు.



నాంపల్లి నియోజకవర్గం, ఇందిరానగర్ బస్తీలోని అమ్మవారి దేవాలయంలో ప్రత్యేక పూజలు, అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. పూజల్లో నాయకులు రవి తేజ , వెంకటేశ్, దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



ఉగాది పండుగ సందర్భంగా నాంపల్లి నియోజకవర్గం బీఆర్‌ఎస్ పార్టీ ఇన్‌చార్జి ఆనంద్ కుమార్ గౌడ్‌ను కలిసిన ఆసిఫ్‌నగర్ డివిజన్‌కు చెందిన నాయకులు చెన్నా బత్ని లక్ష్మీనారాయణ, తదితరులు

## ఉగాది విశిష్టతను చాటిన అష్టావధానం



అష్టావధానం కార్యక్రమంలో పాల్గొన్న సాహితీవేత్తలు

తెలుగు యూనివర్సిటీ, మార్చి 30 : విశ్వావసు నామ ఉగాది సందర్భంగా ఆదివారం రసతరంగిణి సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో తెలంగాణ సారస్వత పరిషత్ ఆడిటోరియంలో ఆదివారం ప్రముఖ అవధాని డాక్టర్ బులుసు అపర్ణ అష్టావధానం చేశారు. ఈ సందర్భంగా అష్టావధానం అందర్నీ ఆకట్టుకుంది. డాక్టర్ టీకే చూడమణి సంచాలకులుగా వ్యవహరించారు. కార్యక్రమంలోప్రముఖ సాహితీవేత్తలు డాక్టర్ ఆచార్య ఫణీంద్ర, మరుమాముల దత్తాత్రేయ శర్మ, సత్యప్రసాద్, డా. వారిజరాణి, డా.వాసుదేవ రావు, సరస్వతీ రామశర్మ, సాధన నరసింహాచార్య, డాక్టర్ అవుసుల భాను ప్రకాశ్, రసతరంగిణి అధ్యక్షులు చిలకమర్రి కిశోర్, కార్యదర్శి టీకేఎల్ఎన్ ఆచార్యులు, కోశాధికారి వంగల రంగనాథ్, పెద్ద ఎత్తున ప్రేక్షకులు పాల్గొన్నారు.

## సేవా భావంతో పనిచేయాలి..



ఓల్డేజ్ హోమ్‌లోని వికలాంగులతో రాజేశ్ ప్రజాపతి , తదితరులు

కాచిగూడ, మార్చి 30: సేవ భావంతో పనిచేసినప్పుడే సమాజంలో మంచి గుర్తింపు ఉంటుందని హైకోర్టు న్యాయవాది రాజేశ్ ప్రజాపతి అన్నారు. ఉగాది పండుగ సందర్భంగా ఆదివారం రైజింగ్ హాండ్స్ సొసైటీ వ్యవస్థాపకుడు రాజేశ్ ప్రజాపతి ఆధ్వర్యంలో ఓల్డేజ్ హోమ్‌లోని వికలాంగులకు నిత్యావసర వస్తువులు, పేద విద్యార్థులకు ఉచితంగా నోటు బుక్స్, పండ్లు , బ్రెడ్ ప్యాకెట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సామాజిక సేవా భావంతో ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో యువత పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో బాబ్జీ, వెంకటేశ్, కృష్ణ, వాసు, ప్రవీణ్, పండిత్, అశుతోశ్ కుమార్ పాల్గొన్నారు.



చెప్పల్ బజార్ ఆంజనేయస్వామి దేవాలయంలో పూజలు నిర్వహిస్తున్న సునీత, దాత్రిక్ నాగేంద్ర బాబ్జీ, వాసు, తదితరులు

## ఉగాది పురస్కారాలు ప్రదానం




శ్రీకృష్ణరాయభారం నాటకంలో కళాకారులు


రవీంద్రభారతి,మార్చి30 : తెలంగాణ ప్రభుత్వం, భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో ఉగాది సందర్భంగా ఆదివారం నగరంలోని సీతారామచంద్ర స్వామి దేవాలయంలో శ్రీరామకృష్ణ నాట్యమండలి సాంస్కృతిక సేవా సంస్థ 50వ వసంతాల వేడుకల సందర్భంగా ఉగాది పురస్కారాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. అనన్య రేశుణిచే వీణావాయిద్యాప్రదర్శన జరిగింది. బదరి నారాయణచార్యులకు సనాతన ధర్మ దీపిక పురస్కారం, సీనియర్ రంగస్థల నటుడు వీఎల్ నరసింహారావుకు నాటక పురస్కారాలు అందించారు. అనంతరం శ్రీకృష్ణరాయభారం నాటకాన్ని ప్రదర్శించారు. శ్రీకృష్ణునిగా జొన్నలగడ్డ జగన్మోహన్‌రావు, అర్జునిడిగా కె.గణేశ్‌కుమార్, దురోధనుడిగా లక్ష్మీకాంతశర్మ, భీష్ముడుగా మల్లాది భాస్కర్, ధృతరాష్టుడిగా వీఎల్ నర్సింగ్‌రావు, కర్ణుడిగా వి.సూర్యప్రకాశ్, వికర్ణుడిగా దొంతి జంగయ్యగౌడ్, ద్రోహణుడిగా కెవి.నారాయణ శర్మ, అశ్వత్థాముడిగా నారాయణస్వామి నటించి రక్తికట్టించారు. సంగీతం జొన్నలగడ్డ శ్రవణ్‌కుమార్, డోలర్ బ్రహ్మం అందించారు. ఆలయ కమిటీ సభ్యులు ముదిగొండ శాస్త్రి, గంధం రాజేశ్వరి, ఆర్.శ్రీకాంత్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



విశ్వావసు నామ సంవత్సర ఉగాదిని పురస్కరించుకుని ఆదివారం నాంపల్లి బజార్‌ఘాట్‌లోని శ్రీ వీర్ హనుమాన్ దేవాలయం ఆవరణలో ఉగాది పచ్చడిని పంపిణీ చేసిన శ్రీ బాలాజీ ఫ్రెండ్స్ అసోసియేషన్ సభ్యులు గిరిధర్, అజయ్‌కాంత్, విశాల్, రాహుల్, శ్రీనివాస్, కిరణ్ , తదితరులు – తెలుగు యూనివర్సిటీ



కాచిగూడ, నింబోలిఅడ్డ కార్యాలయంలో ఉగాది పూజలు నిర్వహిస్తున్న కార్పొరేటర్ ఉమా రమేశ్ యాదవ్, తదితరులు – కాచిగూడ, మార్చి30



ఉగాది పండుగను పురస్కరించుకొని కార్వాన్‌లోని దర్బార్ మైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న భక్తులు – కార్వాన్, మార్చి30



రంజాన్ పండుగ నేపథ్యంలో ప్రార్థనం కోసం ఈద్గా మైదానంలో ఏర్పాట్లపై తెలుసుకుంటున్న నాంపల్లి ఎమ్మెల్యే మమ్మద్ మజిద్ హుస్సేన్



ప్రార్థనల ఏర్పాట్ల కోసం గోల్కొండ, టోలీచౌకి, నానల్ నగర్ ప్రాంతాల్లో పర్యటిస్తున్న ఎమ్మెల్యే మమ్మద్ కౌసర్ మొయినుద్దీన్ , తదితరులు

### రంజాన్‌కు ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టండి

మెహిదీపట్నం మార్చి 30 : రంజాన్ పండుగ ప్రార్థనల కోసం మసీదులు, ఈద్గా మైదానాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టాలని నాంపల్లి, కార్వాన్ ఎమ్మెల్యేలు మమ్మద్ మజిద్ హుస్సేన్, మమ్మద్ కౌసర్ మొయినుద్దీన్‌లు కోరారు. ఈ మేరకు ఆదివారం నాంపల్లి నియోజకవర్గంలోని మల్లేపల్లి, మాసబ్ ట్యాంక్, ఫస్ట్ లాన్సర్, ఆసిఫ్‌నగర్, మెహదీపట్నం ప్రాంతాల్లో మమ్మద్ మజిద్ హుస్సేన్, గోల్కొండ, టోలీ చౌకి, నాన్నల్ నగర్ ప్రాంతాల్లో కార్వాన్ ఎమ్మెల్యే మమ్మద్ కౌసర్ మొయినుద్దీన్‌లు పర్యటించారు. సామూహిక ప్రార్థనల సందర్భంగా ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పించాలని ఎమ్మెల్యే ఆదేశించారు. కార్పొరేటర్ ఎండీ నసీరుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

# సామూహిక ప్రార్థనలకు ఏర్పాట్లు

గోల్నాక, మార్చి 30: పవిత్ర రంజాన్ నెల ముగియనుంది. ప్రపంచవ్యాప్తంగా ముస్లింలు ఆనందంగా పండుగను జరుపుకునేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈద్ ఉల్ ఫితర్ ఒక నెలపాటు సాగే ఉపవాసం ముగింపును సూచిస్తుంది. అయితే నెలవంక కనిపించిన తర్వాతే రంజాన్ పండగ ముగుస్తుంది. భారతదేశంలో పవిత్ర రంజాన్ మాసం మార్చి 2న ప్రారంభం అయ్యింది. ఉపవాస దీక్షలతో ముస్లింలంతా నెల రోజులపాటు గడిపారు. నెల వంక సాక్షాత్కరించిందని మత పెద్దల ప్రకటన వెలువడింది. దీంతో రంజాన్ సందడి మొదలైంది.. నేడు ఈద్గాల్లో జరగనున్న ప్రత్యేక పండుగ ప్రార్థనల కోసం ముస్లింలంతా సిద్ధమవుతున్నారు. అంబర్‌పేట నియోజకవర్గం లోని అంబర్‌పేట, బాగ్‌అంబర్‌పేట, గోల్నాక, కాచిగూడ, నల్లకుంట, తదితర డివిజన్లలతో పాటు ముస్లింలున్న పలు ప్రాంతాల్లో రంజాన్ సందడి మొదలైంది.. సోమవారం జరిగే ప్రార్థనల కోసం అంబర్‌పేట మున్సిపల్ మైదానం ఈద్గాలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ ఏర్పాట్లను స్థానిక ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ ఎప్పటికప్పుడు అధికారులతో మాట్లాడుతూ ప్రత్యేకంగా పరిశీలిస్తున్నారు. తాగునీటి వసతితో పాటు అన్ని వసతులతో మైదాన ప్రాంతాన్ని శుభ్రంగా తీర్చిదిద్దారు. అలాగే గోల్నాక డివిజన్‌లోని నెహ్రూనగర్ జీహెచ్ఎంసీ మైదానంలో కూడా రంజాన్ ప్రార్థనలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.

### ఈదుల్ ఫితర్‌కు ఏర్పాట్లు పూర్తి

చార్మినార్ : రంజాన్ మాసపు చివరి ప్రార్థనల కోసం చారిత్రక మక్కా మసీదు తోపాటు మీరాలం ఈద్గాలో భారీ స్థాయిలో ఏర్పాట్లను వివిధ ప్రభుత్వ విభాగాలు పూర్తి చేశాయి. ఈదుల్ ఫితర్ ప్రత్యేక ప్రార్థనల కోసం మీరాలం ఈద్గాలో జీహెచ్ఎంసీ పారిశుధ్య విభాగం ఆధ్వర్యంలో మైదానాన్ని ఇప్పటికే పూర్తి చేశారు. మైనార్టీ సంక్షేమ శాఖ ప్రత్యేక ప్రార్థనల కోసం వేలాదిగా తరలి వచ్చే ముస్లి లకు ఎండ వేడిమి నుంచి రక్షణ కల్పించేందుకు శామియానాలను ఏర్పాటు చేశారు. వాటర్ వర్క్స్ ఆధ్వర్యంలో ప్రార్థనల కోసం వచ్చే వాళ్ల దప్పిక తీర్చడానికి సుమారు లక్ష వాటర్ ప్యాకెట్లను అందుబాటులో పెడుతున్నామని అధికారులు తెలిపారు. పురాణపూల్ నుండి ఈద్గా, ఆరాంఘర్ వైపు వాహనాలు వెళ్లకుండా ట్రాఫిక్ పోలీసులు బహదూర్‌పుర క్రాస్ రోడ్డు నుంచి కిషన్ బాగ్‌వైపు వాహనాలను మళ్లించనున్నారు. ఆరాంఘర్ నుంచి పురాణపూల్ వైపు వచ్చే వాహనాలను మీరాలం చెరువు వద్దనున్న దానమ్మ జోపిడి, ఆరాంఘర్ క్రాస్ రోడ్డు నుండి కుడివైపున దారి మళ్లించి దుర్గానగర్, చాంద్రాయణగుట్ట వైపు మళ్లించనున్నారు. ప్రార్థనలు పూర్తయ్యే వరకు ఆ మార్గంలో వాహనాలు వెళ్లకుండా ట్రాఫిక్ పోలీసులు చర్యలు తీసుకోనున్నారు. లా అండ్ ఆర్డర్ పోలీసులు ఎక్కడ ఎలాంటి అవాంచనీయ ఘటనలు చోటు చేసుకోకుండా భారీ స్థాయిలో భద్రతా చర్యలు చేపట్టారు. దక్షిణ మండల డీసీపీ స్నేహ మిశ్రా ఆధ్వర్యంలో నగర పోలీస్ విభాగంలోని రాపిడ్ యాక్షన్ పోలీసులతోపాటు టాస్క్ ఫోర్స్ పోలీసులు భద్రతా పర్యవేక్షణ చేపట్టానున్నారు.

### రంజాన్ శుభాకాంక్షలు




అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

రంజాన్ సందర్భంగా ముస్లిం సోదరులకు అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ రంజాన్ (ఈదుల్ ఫితర్) శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం సాయంత్రంతో 30 రోజుల పాటు కొనసాగించిన కఠోర ఉపవాస దీక్షలు విరమించి, సోమవారం పండుగ జరుపుకొంటున్న ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. మహ్మద్ ప్రవక్త బాటలో నడుస్తూ, సమాజంలో పేదల ఆకలి బాధలు తెలుసుకుని, దాన ధర్మాలు చేస్తూ..దయాగుణం, సేవ, శాంతితో ముందుకు వెళ్లడం గొప్ప విషయమని అన్నారు. ఈద్‌ను ముస్లింలు అందరూ ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు.



రంజాన్ సామూహిక ప్రార్థనల కోసం ముస్తాబైన అంబర్‌పేట మున్సిపల్ మైదానం

## దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఏర్పాటు చేయాలి



చలివేంద్రం ప్రారంభంలో డాక్టర్ శిరీష యాదవ్, సునిల్ బిడ్లాన్, ఓం ప్రకాశ్ యాదవ్, తదితరులు

కాచిగూడ, మార్చి 30: వేసవికాలంలో బాటసారుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఎంతగానో ఉపయోగపడతాయని కా చిగూడ బీఆర్‌ఎస్ ఇన్‌చార్జి డాక్టర్ శిరీష యా దవ్ అన్నారు. బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు సునీల్ బిడ్లాన్ ఆధ్వర్యంలో కాచిగూడలో ఆదివారం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు డాక్టర్ ఓం ప్రకాశ్ యాదవ్‌తో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అన్ని దానాల కంటే నీటి దానం గొప్పదని, ప్రజలు నీటిని పొదుపుగావాడి, ఇతరుల దాహార్తిని తీర్చాలని సూచించారు. వేస వి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజల దాహార్తిని తీర్చేందుకు గత 36 ఏళ్లుగా కుద్బిగూడ లో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం పట్ల సునీల్‌ను ఆమె అభినందించారు. నాగేందర్ బాబ్జీ, మహేశ్ కుమార్, బబ్లూ సింగ్, ఆంటోని, రమేశ్, సతీశ్, శ్రీ కాంత్ యాదవ్, రాజేశ్ పాల్గొన్నారు

## పెట్టుబడి దారులకు వత్తాసు పలుకుతున్న ప్రభుత్వం

ముషీరాబాద్, మార్చి 30 : హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల భూమిని కాంగ్రెస్ ప్రభు త్వం ఆక్రమించుకొని వేలం వేసేందుకు సిద్ధమైందని పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షు డు కాంపాటి పృథ్వీ, ప్రధాన కార్యదర్శి అనిల్ సాయి ఒక ప్రకటనలో ఆరోపిం చారు. కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టుబడిదారుల దాహం తీర్చేందుకే భూముల అమ్మకానికి ఒడికట్టిందని అన్నారు. హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం భూమి ని ఎరగా చూపి ప్రభుత్వ ఆస్తులను ప్రైవే టు వ్యక్తులకు తాకట్టుపెట్టడంపై కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డారు. యూనివర్సిటీల అభివృద్ధికి కృషి చేయాల్సిన రాష్ట్ర ప్ర భుత్వం ఏకంగా భూములనే కొల్లగొట్టేందుకు సిద్ధమైందని, ప్రభుత్వ చర్యతో భవిష్యత్తులో యూనివర్సిటీ ప్రమాదంలో ప డనుందన్నారు. హైదరాబాద్ సెం ట్రల్ యూనివర్సిటీ ఉనికికి ప్రమాదం పొంచి ఉందని, న్యాయబద్ధంగా భూముల రక్ష ణ కోసం పోరాటాన్ని కొనసాగిస్తుం టే కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల గొంతు నొక్కి అక్రమ అరెస్టులకు పాల్పడుతుంద ని ఆరోపించారు. సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థుల అక్రమ అరెస్టును పీడీఎస్ యూ తీవ్రంగా ఖండిస్తుందని తెలిపారు.

## మహాత్మా జ్యోతిబా పూలే జయంతికి ఏర్పాట్లు

కార్వాన్, మార్చి 30 : అణగారిన వర్గాల ఆరాధ్యుడు, సామాజిక వేత్త మహాత్మా జ్యోతి బా పూలే 198వ జయంతిని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు కార్వాన్ బీసీ ఐక్య వేదిక అధ్యక్షుడు కొల్లూరి అనిల్ కుమార్ తెలిపారు. కార్వాన్ బీసీ ఐక్య వేదికను ఏర్పాటు చేసి 20 సంవత్సరాలు పూర్తయిన క్రమంలో ఈ ఏడాది మహాత్మా జ్యోతి బా పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు కార్వాన్‌లోని కార్యాలయంలో సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమ వివరాలు వెల్లడించారు. ఈ సమావేశంలో కార్వాన్ బీసీ ఐక్య వేదిక ప్రతినిధులు మల్లికార్జున్ అడికి, పంబి శ్రీనివాస్, అంబటి శ్రీనివాస్, జింక క్రిష్ణ, నర్సింగ్ రావు, మోహన్, నర్సింగ్, రాకేశ్, తదితరులు పాల్గొన్నారు.

## రైలు కింద పడి వ్యక్తి ఆత్మహత్య..

కాచిగూడ, మార్చి 30: అప్పుల బాధ తో తాగుడుకు బానిసైన ఓ వ్యక్తి ఎంఎంటీఎస్ రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన కాచిగూడ రైల్వే పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. హెడ్ కానిస్టేబుల్ లక్ష్మణాచారి వివరాల ప్రకా రం.. లంగర్ హౌస్ ప్రాంతానికి చెందిన ప్రభాకర్ కుమారుడు భానుచందర్(34) జ్యువెలరీ షాపులో పనిచేస్తాడు. శనివా రం అర్ధరాత్రి శివరాంపల్లి–బుద్వేల్ రైల్వే స్టేషన్ల మధ్య ఎంఎంటీఎస్ రైలు కింద పడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సమాచా రం అందుకున్న రైల్వే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు. కేసు ర్యాప్తు చేస్తున్నట్లు లక్ష్మణాచారి తెలిపారు.